# శరీరంలో గడ్డ: ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి

A lump in the body: warning signs not to ignore (soft tissue sarcoma)

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **ఈ గడ్డలు ఉంటే, ఎవరైనా తీసేయడానికి ముందే స్కాన్ చేయించుకోండి** | **If you have a lump like this, get a scan before anyone removes it** |
| నిమ్మకాయ కంటే పెద్దగా (సుమారు ఐదు సెంటీమీటర్లు) ఉన్న గడ్డ | A lump bigger than a lime (about 5 cm) |
| కండరం కింద లోతుగా ఉన్న గడ్డ, లేదా కదలకుండా అతుక్కున్నట్లు ఉన్న గడ్డ | A lump deep under the muscle, or one that feels fixed and does not move |
| రోజురోజుకూ పెరుగుతున్న గడ్డ — నొప్పి లేకపోయినా సరే | A lump that keeps growing, even if it does not hurt |
| ఒకసారి తీయించిన తర్వాత మళ్లీ వచ్చిన గడ్డ | A lump that has come back after it was removed |
| కడుపు పెరుగుతూ ఉండడం, కొంచెం తినగానే కడుపు నిండినట్లు అనిపించడం, కాలు వాపు | A tummy that keeps growing, feeling full after a few mouthfuls, or a swollen leg |

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **గడ్డ తీయించే ముందు ఇవి గుర్తుంచుకోండి** | **Before a lump is removed, remember** |
| పెద్ద లేదా లోతైన గడ్డను “కొవ్వు గడ్డ” అనుకుని చిన్న శస్త్రచికిత్సలో తీయించకండి. | Do not have a large or deep lump removed in a minor procedure as a “fatty lump”. |
| ముందు ఎం.ఆర్.ఐ. స్కాన్ చేయించండి; ముక్క పరీక్ష ఆ తర్వాతే చేయాలి. | Get an MRI scan first; the biopsy should come after it. |
| సన్నని సూదితో చేసే పరీక్షలో “క్యాన్సర్ కాదు” అని వచ్చినా, గడ్డ పెరుగుతూ ఉంటే మళ్లీ వైద్యులను కలవండి. | Even if a thin-needle test says “not cancer”, see the doctor again if the lump keeps growing. |
| ముక్క పరీక్ష ఎక్కడ, ఎలా చేయాలో శస్త్రచికిత్స చేసే వైద్యులతో కలిసి నిర్ణయించాలి. | Where and how the biopsy is done should be planned with the surgeon who will operate. |
| ఇప్పటికే గడ్డ తీయించుకున్నారా? ఫలితంలో “సార్కోమా” అని వస్తే వెంటనే సార్కోమా నిపుణులను కలవండి; ఆ చోట మళ్లీ శస్త్రచికిత్స చేయాల్సి రావచ్చు. | Already had a lump removed? If the report says “sarcoma”, see a sarcoma specialist at once; the area may need another operation. |

| ఎవరు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి? | Who should be especially alert? |
| --- | --- |
| గతంలో కిరణ చికిత్స తీసుకున్నవారు — ఏళ్లు గడిచిన తర్వాత కూడా | People who had radiotherapy in the past, even many years ago |
| రొమ్ముకు కిరణ చికిత్స తర్వాత, ఆ చర్మంపై రెండు వారాలకు మించి తగ్గని నీలం-ఎరుపు మచ్చ లేదా చిన్న గడ్డలు | A blue-red patch or small nodules on the skin of a breast treated with radiotherapy that do not fade in 2 weeks |
| రొమ్ము శస్త్రచికిత్స తర్వాత చాలా కాలంగా వాచి ఉన్న చేతిపై ఊదా రంగు గడ్డలు వస్తే | Purple nodules on an arm that has been swollen for a long time after breast surgery |
| కుటుంబంలో చిన్న వయసులోనే క్యాన్సర్లు వచ్చినవారు | Families in which cancers occurred at a young age |
| నరాల మీద గడ్డలు (న్యూరోఫైబ్రోమాటోసిస్) ఉన్నవారికి అవి నొప్పిగా మారినా, పెరిగినా, గట్టిపడినా | People with nerve lumps (neurofibromatosis) when one turns painful, grows or hardens |

| గుర్తుంచుకోండి | Remember |
| --- | --- |
| చాలా గడ్డలు క్యాన్సర్ కాదు; కానీ పెద్దవి, లోతైనవి, పెరుగుతున్నవి స్కాన్ చేయించాలి. | Most lumps are not cancer, but large, deep or growing lumps need a scan. |
| నొప్పి లేదని గడ్డ ప్రమాదం లేనిదని అనుకోకండి. | A lump that does not hurt is not necessarily harmless. |
| ముక్క పరీక్ష వల్ల క్యాన్సర్ వ్యాపించదు. | A biopsy does not spread cancer. |
| సరైన సమయంలో, సరైన చోట శస్త్రచికిత్స చేస్తే చేయి లేదా కాలును కాపాడుకోవచ్చు. | The right operation at the right place and time can save the arm or leg. |

**సారాంశం:** ఐదు సెంటీమీటర్ల కంటే పెద్ద, లోతైన లేదా పెరుగుతున్న గడ్డ ఉంటే — నొప్పి లేకపోయినా — తీసేయడానికి ముందే ఎం.ఆర్.ఐ. స్కాన్ చేయించుకోండి. ముక్క పరీక్షను శస్త్రచికిత్స చేసే వైద్యులతో కలిసి ప్లాన్ చేయాలి. రొమ్ముకు కిరణ చికిత్స తర్వాత తగ్గని నీలం-ఎరుపు మచ్చను నిర్లక్ష్యం చేయకండి.

**In short:** A lump that is larger than about 5 cm, deep or growing needs an MRI scan before anyone removes it, even if it does not hurt. The biopsy should be planned with the surgeon who will operate. Do not ignore a blue-red patch that does not fade on a breast treated with radiotherapy.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM
C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272
ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.
For general awareness only; it does not replace your doctor’s advice.

drharitha.co.in/handouts/soft-tissue-lump-warning-signs-telugu